www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 351 | గురువారం | 30 మే 2024



ప్రాక్టీస్ ప్రారంభించిన
**టీమిండియా**
8 లో..



## వికసిత బెంగాల్ సైతం ముఖ్యమే..

**బీజేపీకి అనూహ్యస్పందన లభిస్తోంది**
**మళ్లీ కేంద్రంలో వచ్చేది మా ప్రభుత్వమే**
**చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో వీరితో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ వీరి నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే వీరి ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు.

మిగతా 2 లో



# దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు

## తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు
### సీఎం రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన

**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్చాలన్న నిర్ణయంతో పాటు, జజాతీయ గీతం కూడా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణా గీతం, తెలంగాణ లోగో ఎంపిక పై వారిద్దరూ చర్చించారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో.. గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సవిరీక్ష చేపట్టారు.

మిగతా 2 లో



1200 మంది
## ఫోన్లు ట్యాప్

- ప్రధానంగా ప్రతిపక్ష నేతలపైనే దృష్టి
- నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్
- వాంగ్మూలంలో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు

2 లో..



కేసీఆర్ నీచ రాజకీయాలకు
## పరాకాష్ట

- ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలకు ఉపక్రమించాలి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్

2 లో..



నిబంధనల మేరకే
## అనుమతి

- సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులకు అనుమతి
- కొత్త మద్యం బ్రాండ్లపై ఎటువంటి దరఖాస్తులు రాలేదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

2 లో..

# బీజేపీని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు

- మోడీ కొనసాగితే రష్యాలో పుతిన్ లాగే నియంతృత్వం
- ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం
- ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్‌తో జతకట్టామని, ఇది శాశ్వతం కాదని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశంలో నియంత పాలన, గుండాగిరి నడుస్తుంది.. దీనికి చరమ గీతం పాడడం కోసమే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టు కుందని ఆయన తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదని ఈ సందర్భంగా కేజీవ్రాల్ కుండ బద్దలు కొట్టారు.

మిగతా 2 లో



ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు
## చట్టబద్ధత లేదు

ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చకునే చర్య
బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి విమర్శలు

2 లో..



## చిన్నారుల విక్రయంపై దర్యాప్తు ముమ్మరం

- ఇతర రాష్ట్రాల్లో మూలాలపై కూపీ
- పిల్లలను వదిలి ఉండలేమంటూ బాధితులు రోదన

2 లో..



## దేశ సంపద ఆ బిలియనీర్ల చేతుల్లోనే..

2 లో..

- కోటీశ్వరులను బలోపేతం చేయడమే బీజేపీ లక్ష్యం
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



## ఢిల్లీకి తాగునీటి కష్టాలు

- నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా
- ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం

2 లో..



## ప్లాస్టిక్ రహిత జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

- ప్లాస్టిక్ ఫ్రీగా మార్చేందుకు కార్యాచరణ
- అధికారులతో సమీక్షలో సీఎస్ శాంతికుమారి ఆదేశాలు

2 లో..

# దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం వరకు పాటకు సంబంధించి పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు.. తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉండనున్నాయి. కాకపోతే.. గతంలో ఉన్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని.. తెలంగాణ అనేది ఉద్యమం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుటుందనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. అందుకు అనుగుణంగా చిహ్నాలను పొందుపరిచే అవకాశం ఉంది.

కాగా.. రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యతలు అప్పగించగా.. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహా దారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు.



# 1200 మంది ఫోన్లు ట్యాప్

- ప్రధానంగా ప్రతిపక్ష నేతలపైనే దృష్టి
- నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్
- వాంగ్మూలంలో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు

**హైదరాబాద్, ప్రజానావ:** సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు పాల్పడినట్టు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడిరచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడించారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

# చిన్నారుల విక్రయంపై దర్యాప్తు ముమ్మరం

- ఇతర రాష్ట్రాల్లో మూలాలపై కూపీ
- పిల్లలను వదిలి ఉండలేమంటూ బాధితులు రోదన

**హైదరాబాద్, ప్రజానావ:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా యాక్టివిటీస్ ఇతరరాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు పోలీసుసు అనుమానిస్తున్నారు. ఆ దిశగా రాచకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంకా ఏయే రాష్ట్రాల్లో ఈ ముఠా కార్యకలాపాలు చేపట్టిందో ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఓ బృందం ఢల్లీ వెళ్లినట్టు తెలుస్తోంది. చైల్డ్ ట్రాఫిక్ కేసులో ఇప్పటి వరకు అరెస్టు చేసిన నిందితులు ఇచ్చిన సమాచారంతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ కేసులో కిరణ్, ప్రీతిదే కీలక పాత్రగా అనుమానిస్తున్నారు. వాళ్ల కోసం వేట మొదలు పెట్టారు. 50 మందికిపైగా చిన్నారులను విక్రయించినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వీరిలో 16 మందిని గుర్తించారు. ఇంకా మిగతా వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పిల్లల్ని కొనుగోలు చేసిన తల్లిదండ్రులపై కేసులు పెట్టడం ఇక్కమరో ట్విస్టు. దీంతో ఆ ఫ్యామిలీలు బోరున విలపిస్తున్నాయి. తెలిసో తెలియకో పిల్లలు లేరని బెంగతోనో చిన్నారులను కొనుక్కున్నామని వాపోతున్నారు. ఇన్ని రోజులు పెంచుకున్న మమకారంతో వారిని విడిచి పెట్టలేక పోలీస్‌స్టేషన్ వద్దే కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఆ బిడ్డల్ని కనకపోయినా కడుపులో పెట్టుకొని అంతకంటే ఎక్కువగా పెంచుకున్నామని అంటున్నారు. ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న చిన్నారులను దూరం చేయొద్దని వేడుకుంటున్నారు. సంతానం లేక ఇబ్బంది పడుతున్న ఫ్యామిలీలు పిల్లల కోసం లక్షలు వెచ్చించారు. ఏదో రూపంలో ఇంట్లోకి పిల్లలు వస్తున్నారన్న ఆనందంతో తప్పులు చేస్తున్నారు. పిల్లల్ని ఇలా దత్తత తీసుకోవాలంటే దానికో నియామవళి ఉంది. అప్పుడే అధికారులు దాన్ని గుర్తిస్తారు. ఇలా ఎవరి వద్ద పడిదే వాళ్ల వద్ద కొంటే సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. ఇలా పిల్లల్ని కొనుగోలు చేస్తున్న వారిలో చాలా మంది ఆర్థికంగా కూడా అంతంత మాత్రంగానే ఉన్నవాళ్లు ఉన్నారు. ఇలాంటి వాళ్లు కూడా అప్పులు చేసి డబ్బులు చెల్లించి పిల్లల్ని కొంటున్నారు. ఇలాంటి ముఠాల్లో ఆర్ఎంపీలు, ఆసుపత్రుల్లో పని చేసే సిబ్బంది పాత్ర ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కేసులో కూడా నిందితులుగా ఆరఎంపీలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. శోభారాణి అనే ఆర్‌ఎంపీ ఈ విక్రయాలు జరుపుతున్నట్టు గుర్తించి చెక్ పెట్టారు.

# దేశ సంపద ఆ బిలియనీర్ల చేతుల్లోనే..

- కోటీశ్వరులను బలోపేతం చేయడమే బీజేపీ లక్ష్యం
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

**కులు, మే 29 :** ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని కులులో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆమె ప్రసంగించారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చిన్న తరహా పరిశ్రమలను పోత్సహిస్తామని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమల రంగంలో ఉద్యోగాలను కల్పిస్తామని అన్నారు. ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బీజేపీ విధానాలను మార్చాల్సిన అవసరం ఎంత్కెనా ఉందన్నారు. బీజేపీ విధానాలకు చిన్న పరిశ్రమలు చితికిపోయేలా ఉన్నాయని తెలిపారు. కాషాయ పాలకుల విధానాలతో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతుంటే..మరో వైపు బిలియనీర్లు సంపద పోగేసుకుంటున్నారని దుయ్యబట్టారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారాలను బలోపేతం చేయాలని అన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తే వాటి ద్వారా చాలా మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. కోటీశ్వరులను బలోపేతం చేయడమమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. దేశంలోని సంపద అంతా బిలియనీర్లకు నెమ్మదిగా అందజేస్తున్నారని ఆరోపించారు. మోదీ పాలనలో ఉపాధి కల్పన పనులు నిలిచిపోయాయని విమర్శించారు. గత 45 ఏళ్లలో అత్యధిక నిరుద్యోగాన్ని దేశం ఎదుర్కొంటోంది తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం కోట్ల మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారు. దీన్ని తొలగించాలంటే ప్రభుత్వాల తీరు మారాలి. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల పర్యాటక రంగానికి నష్టం వాటిల్లిందని ప్రియాంక గాంధీ అన్నారు.

# కేసీఆర్ నీచ రాజకీయాలకు పరాకాష్ట

- ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలకు ఉపక్రమించాలి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్




**హైదరాబాద్, ప్రజానావ :** కేసీఆర్ ప్రభుత్వం ద్రోహానికి పాల్పడిందని.. నీచమైన స్థాయికి దిగజారిందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్రదారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ జరిగితేనే న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్.. దిగజారుడు రాజకీయాలు చేశారని.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించారంటూ ఫైర్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన కామెంట్స్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయట పడుతున్నాయని.. ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ ఏవిరీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని రేవంత్ చెప్పారని.. ఇన్ని సంచలన విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్‌పై దర్యాప్తు, విచారణ అన్నారు.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పత్రాల లీక్‌పై చర్యలు అన్నారు.. డ్రగ్స్‌పై చర్యలన్నారు.. ఏవీ పట్టించుకోవడం లేదని రేవంత్ సర్కార్ తీరును లక్ష్మణ్ తూర్పారబట్టారు. పోలీసు అధికారులు కేసీఆర్ ప్రమేయంతోనే జరిగిందని చెప్పారని.. వాంగ్మూలంలో స్పష్టంగా పేర్కొన్నారని లక్ష్మణ్ గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మాఫియాను నడిపించారని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు, ఇతర వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని లక్ష్మణ్ విమర్శించారు. చివరికి జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు అరెస్ట్ అయిన అధికారులు చెబుతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీ ఒత్తిళ్లకు లొంగిపోయారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదన డబ్బులను తరలించేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారంటూ లక్ష్మణ్ విమర్శించారు. కేసీఆర్, ఆయన అల్లుడు హరీష్ రావుల పేర్లను పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో చెప్పారని లక్ష్మణ్ ఉటంకించారు. వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించేలా చేశారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ హై కమాండ్ ఒత్తిడికి లొంగారా? అందుకే ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదా? అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని.. ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందన్నారు బీజేపీ ఎంపీ. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ఫేక్ సినిమా డ్రామా అని తాను ముందే చెప్పానన్నారు. లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారన.. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారాడని లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పాటగా అందే శ్రీ పాటను స్వాగతిస్తున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు. అందే శ్రీ పాట విషయంలో తమకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ఒక గొప్ప పాటను అందే శ్రీ రాశారని కొనియాడారు. కేసీఆర్ అరాచకాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని.. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ వస్తుందని లక్ష్మణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో అనేక రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ కొనసాగాలని ప్రజాస్వామ్య వాదిగా కోరుకుంటున్నానని.. సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లక్ష్మణ్ అన్నారు.

# నిబంధనల మేరకే అనుమతి

- సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులకు అనుమతి
- కొత్త మద్యం బ్రాండ్లపై ఎటువంటి దరఖాస్తులు రాలేదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**ఖైరతాబాద్, ప్రజానావ :** తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లపై రాజకీయ దుమారం రేగింది.. కొత్త మద్యం బ్రాండ్లకు రేవంత్ సర్కార్ అనుమతులు ఇచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు పలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. సోమ్ డిస్టిలరీస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం, కొత్త మద్యం బ్రాండ్లపై వస్తున్న విమర్శలపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ దగ్గరకు ఎటువంటి దరఖాస్తులు రాలేదని ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే నాలుగేళ్ల కిందట కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ వివరించారు. ప్రొసీజర్ ప్రకారమే బెవరేజెస్ కార్పొరేషన్ నిర్ణయాలు తీసుకుంటుందనీ, కార్పొరేషన్ రోజువారీ కార్యకలాపాలు తన దృష్టికి రావని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు జూపల్లి వివరించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. నిర్ణయం తీసుకునే అధికారం బేవరేజస్ కార్పొరేషన్‌కు ఉందని.. దాని ప్రకారమే అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. డిమాండ్ సప్లైని బట్టి కొత్త కంపెనీలకు బేవరేజెస్ కంపెనీ అనుమతులు ఇస్తుందని గుర్తించాలని సూచించారు. సోమ్ డిస్టిలరీస్ రెండు దశాబ్దాలుగా.. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సరఫరా చేస్తోందని.. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనూ కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ గుర్తు చేశారు. బేవరేజెస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2020-21 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2021-22లో 75 లిక్కర్, 8 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2022-23లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2023-24లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపెనీలకు గత ప్రభుత్వం అనుమతులిచ్చిందంటూ మంత్రి జూపల్లి తెలిపారు.

# బీజేపీని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం విరీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వెలువడ నున్నాయని.. అందులో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఢల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లోనే కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. పక్కనే ఉన్న పంజాబ్‌లో మాత్రం ఆప్, కాంగ్రెస్ పార్టీలు ప్రత్యర్థి పార్టీలుగానే బరిలో నిలిచామని ఆయన వివరించారు. దేశాన్ని రక్షించడం కోసం.. బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్, ఆప్‌లు కలిసి ఒక అభ్యర్థిని బరిలో దింపామని కేజీవ్రాల్ స్పష్టం చేశారు. అయితే పంజాబ్‌లో బీజేపీకి మనుగడ లేదన్నారు. అలాగే ఢల్లీ మద్యం కేసు.. మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను డిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటుందని కేజీవ్రాల్ పేర్కొన్నారు. ఇక బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు. రోవైపు తన పార్టీ నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ లభిస్తుందంటూ ఆ పార్టీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. ఇక సీఎం కేజీవ్రాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజీవ్రాల్ నిరాకరించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని కేజీవ్రాల్ పునరుద్ఘాటించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రధాని అవుతారని.. అలాగే యూపీ సీఎం పోస్ట్ నుంచి యోగి ఆదిత్యనాథ్ దిగిపోతారంటూ వివిధ వేదికల విరీద నుంచి కేజీవ్రాల్ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీకి తాగునీటి కష్టాలు

- నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా
- ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 29 :** దేశ రాజధాని ఢల్లీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజాగా బుధవారం అత్యంత స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 52.3 డిగ్రీల సెల్సియస్ నమోద్కెనట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఢల్లీ అగ్నిగుండలా మారింది. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ఇదొక పెద్ద సమస్యగా ఉంటే.. తాజాగా మరో కొత్త సమస్య హస్తినను వెంటాడుతోంది. తాగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి దాకా బెంగళూరు నీటి సమస్యతో చాలా ఇక్కట్లు పడిరది. ఇప్పుడు ఢల్లీ వంతు వచ్చింది. ప్రజలు కనీస అవసరాలకు నీళ్లు లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజులుగా నీటికొరత వేధిస్తుండటంతో ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది. నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్ ఫ్లో కావడం, వాడుక నీటిని నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాల కోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి అతిషి ఆదేశించారు. ఇందుకోసం ఢల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి బృందాలను రంగంలోకి దించేలా చర్యలు చేపట్టాలని ఢల్లీ జల్‌బోర్డు సీఈవోకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ కుట్రతో తాగునీటి కష్టాలు వచ్చాయని ఢల్లీ పోలింగ్‌కు ముందు మంత్రి అతిషి ఆరోపించారు. హర్యానా సర్కార్‌తో కుట్ర పన్ని తాగునీటి కష్టాలు కేంద్రం రప్పించిందని ఆమె పేర్కొన్నారు. ఇక హర్యానా నుంచి తమకు రావాల్సిన నీటి వాటా కోసం ఆప్ సర్కార్ పోట్లాడుతుందని మంత్రి తాజాగా వెల్లడిరచారు.

# ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు చట్టబద్ధత లేదు

**హైదరాబాద్, ప్రజానావ:** ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి డైవర్ట్ చేయడానికే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు లీకులిచ్చి ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. ఏ ఆధారాలు లేకుండానే ఈ విమర్శలు చేస్తున్నారని సీరియస్ అయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. ఫోన్‌ట్యాపింగ్ ఆరోపణలకు లీగల్ సెన్స్ లేదని నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. డెయిలీ సీరియల్‌లా లీకులిచ్చి ముద్దాయిల్ని చేయాలని చూస్తున్నారని అన్నారు. లీకులిచ్చి ఏదో సాధించినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎలాంటి విచారణకైనా ఎదుర్కోవడానికి సిద్ధమని స్పష్టం చేశారు. నిందితుల నేరాంగీకార ప్రకటనలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. విచారణను ప్రభావితం చేసేలా లీకులు ఇవ్వడం కూడా నేరమే అని అన్నారు. ఇందులో కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కుట్ర తప్ప మరేదీ లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదే అని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు సొంత పార్టీ నేతల ఫోన్లనే ట్యాప్ చేశారని ఆరోపణలు ఉన్నాయని గుర్తుచేశారు. తన ఫోన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాప్ చేసిందని చిరంజీవి అసెంబ్లీలో చెప్పారని తెలిపారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అన్నారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్‌ను తాము పట్టించుకోలేదని స్పష్టం చేశారు.

# కేరళలోకి నైరుతి ఆగమనం

### నాలుగైదు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరణ

**న్యూఢిల్లీ, మే 29 :** ఈశాన్య రాష్ట్రాల్లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించగా.. ఉత్తరాది రాష్ట్రాలను మండు టెండలు వణికిస్తున్నాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ చల్లటి వార్త చెప్పింది. మరికొద్దిగంటల్లోనే న్కెరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయని వెల్లడిరచింది. అంచనా వేసిన సమయానికంటే ముందే నైరుతి వస్తుండటంతో ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేరళను న్కెరుతి తాకిన నాలుగైదు రోజుల్లోనే ఏపీ, తెలంగాణకు కూడా విస్తరిస్తాయని వాతావరణ నిపుణులు వెల్లడిరచారు. న్కెరుతి రాకతో అగ్నిగోళంలా మండుతున్న రాష్ట్రాలు చల్లబడనున్నాయి. న్కెరుతి రుతుపవన కాలంలో వర్షాలు దంచికొట్టనున్నాయని పేర్కొన్నారు. గతేడాది రుతుపవనాలు అంచనా వేసిన సమయానికంటే ఆలస్యంగా వచ్చాయని, ఇప్పుడు మాత్రం రుతుపవనాల వ్యాప్తికి వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పారు. కాగా.. ఉపరితల ద్రోణి, అల్పపీడనం ప్రభావంతో వారంరోజులుగా అక్కడక్కడా అడపాదడపా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇప్పుడు అంచనా వేసిన సమయానికి రుతుపవనాలు తీరాన్ని తాకి వర్షాలు పడితే.. వ్యవసాయ పనులను కూడా ప్రారంభించవచ్చని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

# ప్లాస్టిక్ రహిత జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

- ప్లాస్టిక్ ఫ్రీగా మార్చేందుకు కార్యాచరణ
- అధికారులతో సమీక్షలో సీఎస్ శాంతికుమారి ఆదేశాలు

**హైదరాబాద్, ప్రజానావ:** జులై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ విరిడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరితనిధి కింద ఉన్న నిధులను సంబందిత వార్షిక సంవత్సరంలోనే వినియోగించుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను సీఎస్ సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఖఅఅఈ ఆర్.యం. డోబ్రియాల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, కమిషనర్ ఎండోమెంట్స్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్

- చంపేస్తామంటూ ఫోన్‌లో హెచ్చరికలు
- పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్, ప్రజానావ:** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు .. ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని.. అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని.. రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి .. నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్వీట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్‌పై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు కాల్స్‌పై చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది చూడాలన్నారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని.. పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడిరచారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని.. ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలన్నారు.

# తెలంగాణలో 10 సీట్లు గెలుస్తాం : అమిత్ షా



**ఢిల్లీ :** కేంద్రంలో మూడోసారి గెలిచి తాము హ్యాట్రిక్ కొట్టబోతున్నామని కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా 400 పైచిలుకు స్థానాల్లో సత్తా చాటబోతున్నట్లు జోస్యం చెప్పారు. ఇటీవల ఆయన ఓ మీడియా ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ లోనూ మంచి ఫలితాలు చూస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇక తెలంగాణలో 10 సీట్లు గెలుస్తామనే నమ్మకం ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని అన్నారు. అటు దక్షిణాదిలోను ఐదు రాష్ట్రాలు, తూర్పు భారత్ రాష్ట్రాల్లో తాము పెద్ద పార్టీ అవతరిస్తామని తెలిపారు. ఒడిశాలో 17 లోక్ సభ సీట్లు, 75 అసెంబ్లీ సీట్లు టార్గెట్ పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# జూన్ 1న తెలంగాణ ఉద్యమ కవాతు

- గన్ పార్క్ నుంచి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ
- బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ వెల్లడి
- తెలంగాణ చిహ్నాల మార్పు తగదన్న దాసోజు



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన కవాతు గుర్తుకు వచ్చేలా ర్యాలీ జరుపుతామని బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ర్యాలీ జూన్ 1వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నుంచి ప్రారంభమై తెలంగాణ అమరవీరుల స్తూపం గన్ పార్క్ వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ కేసీఆర్ అమరులకు నివాళులు అర్పించిన తర్వాత అక్కడి నుంచి సచివాలయం ముందు ఉన్న తెలంగాణ అమరుల చిహ్నం వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో 1000 మంది కళాకారులతో పాటు తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైన అడ్వకేట్లు, డాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యమంలో పని చేసిన ఉద్యోగులు, మహిళలు అందరూ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటు ప్రజాపాలన అంటే పిల్లలాటగా ఉందా? అని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తానని అధికారం హస్తగతం చేసుకున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై అక్కసుతో ప్రజాభ్యుదయానికి సంబంధం లేకుండా ప్రభుత్వ గుర్తులను మార్చి, తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను తుడిచివేసే పనిలో పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర మార్చాలని అనుకోవడం రేవంత్ రెడ్డి అవివేకానికి, మూరత్వానికి, మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులను మార్చడం తుగ్లక్ చర్య అని దాసోజ్ శ్రవణ్ అన్నారు. ఒకవేళ రేపో మాపో భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే.. ఆ తర్వాత వచ్చే ముఖ్యమంత్రి కొత్త లోగో తీసుకురావాలా? అని ప్రశ్నించారు. ఒకవేళ మార్చాల్సిన అవసరమే ఉంటే.. ముందుగా ప్రజలను ఒప్పించి మెప్పించాలని తెలిపారు. అంతేకాని.. సీఎం తన వంది మాగధుల సొంత నిర్ణయం కాకూడదని సూచించారు. అన్ని వర్గాల ప్రజల నిర్ణయం కావాలని.. కనీసం అసెంబ్లీలోనైనా చర్చ జరగాలని అన్నారు. ఏది పడితే అది చేయడానికి ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి రాజు కాదు అని అని కేవలం ప్రధాన సేవకుడు మాత్రమే అని తెలిపారు. ఆ పదవి కూడా శాశ్వతం కాదని చెప్పారు.

# కవితపై ఈడీ చార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

- నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే
- ఇరువైపుల వాదనలు జడ్జి స్వర్ణకాంత శర్మ

**న్యూఢిల్లీ, మే 29 :** ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు జడ్జి స్వర్ణ కాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.



# ముగ్గురు మావోయిస్టులు మృతి

**భద్రాచలం, ప్రజానావ:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమె పేరు మనీలా అని ఆమె పై ఎనిమిది లక్షల రూపాయల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. మనిలాతో సహా ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం వద్ద ఆయుధాలు, పేలుడు పదార్థాలు, విప్లవ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఛత్తీస్ గఢ్, దంతెవాడ ఎస్‌పీ గౌరవ్‌రాయ్, పోలీస్ అధికారుల ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా గతంలో పలు వి ధ్వంసకర సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇంద్రావతి ఏరియా కమిటీ సభ్యులుగా పోలీసులు తెలిపారు. ఛత్తీస్ గఢ్, సుకుమా జిల్లా, కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిమెల్ అటవీ ప్రాంతంలో ఒక మహిళ మావోయిస్టును పోలీసులు అరెస్ట్ చేశారు.

# బెంగళూరుకు ప్రజ్వల్ రేవణ్ణ రాక



**బెంగళూరు :** బీజేపీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ఈ నెల 31వ తేదీ తెల్లవారుజామున కర్ణాటక కు చ తెలు స్తోంది. నేడు జర్మనీ నుంచి బెంగళూరు బయలుదేరను న్నారు. అయితే ఎయిర్ పోర్టులోనే ప్రజ్వల్ ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా కర్ణాటక నుంచి పోటీ చేసిన ప్రజ్వల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చి న సంగతి తెలిసిందే. ఇక, ఎన్నికల నేపథ్యంలో ఆయనకు సంబంధించిన అభ్యంతరకర వీడియోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చాయి. అనంతరం బాధిత మహిళలు ఒక్కొక్కరిగా బయటకు వచ్చి ఆయనపై ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలోనే కర్ణాటకలో ఆయనపై అత్యాచారం, కిడ్నాప్ కేసు నమోదైంది. అంతకుముందు..ఏప్రిల్ 27న ప్రజ్వల్ దేశం విడిచి జర్మనీకి వెళ్లిపోయారు.



# రాష్ట్రంలో మూడు రోజులు మద్యం బంద్

**విజయవాడ, ప్రజానావ:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న రానున్నాయి. ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. ఓట్ల లెక్కింపు రోజు ఎలాంటి అల్లర్లు చోటు చేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆదేశించింది. జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మద్యం షాపుల ను మూసివేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ చెప్పారు. హోటళ్లు, లాడ్జిలను క్షుణ్ణం గా తనిఖీలు చేయాలని జిల్లాలోని పోలీసుల కు ఆదేశించారు. అనుమానాస్పదంగా ఎవరై నా ఉంటే అదుపులోకి తీసుకోవాలని సూచిం చారు. సోషల్ మీడియాపై కూడా నిఘా పెట్టాలని తెలిపారు. అల్లర్లకు ప్రేరేపించేలా.. రెచ్చగొట్టేలా ఎవరైనా పోస్టులు పెడితే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో పోలింగ్ రోజు నుంచి మూడు రోజు ల పాటు హింసాత్మక ఘటనలు చోటు చేసు కున్నాయి. దీంతో.. కౌంటింగ్ పోలీసులకు సవాల్ గా మారింది. కౌంటింగ్ నేపథ్యంలో అల్లర్లు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్సీ రిపోర్టులు కూడా ఉన్నాయి. దీంతో.. పోలీసులు అప్రమత్తం అవుతున్నారు.

# ఉద్యమించిన జర్నలిస్టులను గుర్తించాలి

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



**హైదరాబాద్, ప్రజానావ:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలు మూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలం గాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం, దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర మాటలకు అందనిది అన్నారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులు అయిన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వా లు మర్చిపోవద్దు అని యాదగిరి విజ్ఞప్తి చేశారు. అదేవిధం గా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించా లని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ తెలిపారు.ఇందుకోసం జర్నలిస్టులు అందరూ సంఘాలకు అతీతంగా సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు.




# సూర్యాపేట ఎస్పీ పేరుతో నకిలీ ఖాతా

**సూర్యాపేట, ప్రజానావ:** సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డు అపు లేకుండా పోతుంది. సెలబ్రిటీలు, అధికారులు, ప్రభుత్వ పెద్దల సోషల్ మీడియా అకౌంట్స్ కూడా హ్యాక్ చేస్తున్నారు. కొంతమంది వారి పేరుతో నకిలీ ఖాతాలు ఓపెన్ చేస్తున్నారు. ఆ తర్వాత డబ్బులు కావాలని మెసెజ్‌లు చేస్తున్నా రు. ఇలా పోలీసు, ఐఏఎస్ అధికారులు, రాజకీయ నేతల సోషల్ మీడియా అకౌంట్లతో ఫేక్ ఖాతాలు క్రియేట్ చేసి వారిలా చాట్ చేసి అమాయకులకు వల వేస్తున్నారు. ఆ తర్వాత వారి నుంచి డబ్బులు దండుకుంటున్నారు. ఇటీవలే తెలంగాణ డీజీపీ రవిగుప్తా పేరుతో వాట్సాప్ అకౌంట్ క్రియేట్ చేశారు. ఇదో సంచలనం అయింది. తాజాగా సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే వంతు వచ్చింది. రవిగుప్త పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా క్రియేట్ చేశారు సైబర్ కేటుగాళ్లు. ఎస్పీ సూర్యాపేట అనే అకౌంట్ క్రియేట్ చేసి.. ఈ నకిలీ ఖాతా నుంచి మెసేజ్‌లు, ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారు. ఇది రాహుల్ హెగ్డే దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన అకౌంట్ నుంచి మెజేజ్‌లు వస్తే ఎవరూ స్పందిం చవద్దని తెలిపారు. ఎవరూ డబ్బులు పంపవద్దని సూచించారు. నకిలీ ఖాతాలు క్రియేట్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరించాలి

- బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్
- సేవాలాల్ దీవెనలు ప్రజలపై ఉండాలి మంత్రి సీతక్క

**హైదరాబాద్, ప్రజానావ:** హైదారాబాద్ కొంపల్లిలో బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్‌ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారన్నారు. ఆయన పరమపదించి దాదాపు 200ల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్‌ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్ధం చేసుకోవచ్చని పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్ధాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన ఆదర్శ బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



**ఆమనగల్లు, ప్రజానావ:** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండ లం, గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు యజ్ఞయాగాలతో వేదపండితుల మంత్రాలతో ఉప్పల చారిటబుల్ చైర్మన్ తలకొండపల్లి ఉప్పల వెంకటేష్ ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించే సాంకృత్తిక కారిక్రమంలో పాల్గొన్న చిన్నారులకు దుస్తుల పంపిణీ చేసి పేదల పక్షపాతి అని, అన్నా.. అంటే నేను ఉన్న అనే మాటలను నిజం చేస్తున్న ఉప్పల వెంకటేష్ మంచి మనసును వన్దే మాతరం ,శృతిలయ సాంస్కృతిక పెద్దలు కొనియాడారు. కాగ రేపు జరిగే స్వామి కళ్యాణం ఊరేగింపులో కూడా వేలాది మంది భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేష్ కోరారు.

# సాలూర చెక్‌పోస్ట్ పై ఏసీబీ దాడులు

**అప్రమత్తమైన రవాణాశాఖ అధికారులు**



**బోధన్, ప్రజానావ:** ఆర్టీఏ అధికారులు బలవంతపు వసూళ్లలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాల పై ఏసీబీఅధికారులు నిర్వహించిన దాడులలో భాగంగా సాలూర అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ పై నిజామాబాద్ జిల్లా ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏసీపీ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీనివాస్, వేణు ఇతం అధికారులు రైడ్ చేయగా అక్రమ వసూళ్లకు సంబంధించిన 13500 రూపాయలను సీజ్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. వాహనాదారుల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తనిఖీలలో తేలిందని, అక్రమ వసూళ్లకు పాల్పడిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాలూర అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌లో ఏసీబీ అధికారులు రైడ్ రవాణాశాఖ అధికారులలో కలకలం రేపింది. జిల్లాలోని అన్ని రవాణాశాఖ కార్యాలయలలో అధికారులు అప్రమత్తమయ్యారు. బయటి వ్యక్తులను, ప్రైవేట్ ఏజెంట్లను లోపలకి అనుమతించలేదు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**కొండపాక, ప్రజానావ:** ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి పై బుధవారం చోటు చేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ పి. శ్రీనివాస్ తెలిపిన కథనం మేరకు కుకునూర్‌పల్లి మండలం మెదిన్ పూర్ గ్రామానికి చెందిన కిష్టపురం నర్సయ్య(65) మీ సేవలో పని నిమిత్తం కుకునూర్ పల్లికి వచ్చాడు. మీ సేవ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వస్తున్న ఆర్‌టిసి బస్సు అతివేగంగా నర్సయ్యని ఢీకొట్టింది. నర్సయ్యకి కాళ్లకు, చేతుల కు, తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు
# ముమ్మరంగా ఏర్పాట్లు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, యారా ప్రముఖులు హాజరయ్యే ఈ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు సికిందరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో వివిధ శాఖలు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టాయి. ఉదయం ముఖ్యమంత్రి గన్-పార్క్ లో అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో హాజరయ్యే దాదాపు 20000 మంది ప్రజలకు, ప్రముఖులకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తాను జాగ్రత చర్యలు చేపడుతున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల క్యాంపు, తాగునీటి సౌకర్యం, తగు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు.

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జూన్ 1న సాయంత్రం 5 గంటలకు పబ్లిక్ గార్డెన్ కు 10 వేళ మంది చేరుకుంటారని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు గన్ పార్క్ వద్ద కేసీఆర్ నివాళులర్పిస్తారని పేర్కొన్నారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు 10 వేళ మందితో నిర్వహించే భారీ ర్యాలీలో మాజీ సీఎం కేసీఆర్ పాల్గొంటాని తెలిపారు. జూన్ 2న తెలంగాణ భవన్ లో జాతీయ జెండాతో పాటుగా పార్టీ జెండా ఆవిష్కరణ, కళింగ భవన్ లో ఫోటో ఎగ్జిబిషన్, జూన్ 3న ఆయా జిల్లాల్లో పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాతో పాటుగా జిల్లా దవాఖానల్లో పండ్లు పంపిణీ చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ పేర్కొన్నారు.




### ట్యాంక్‌బండ్‌పై కనులపండగగా..

జూన్ 2న సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్ళను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ'పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ జరుగనున్నాయి.

# ప్రశ్నించే హక్కు బీజేపీకి లేదు

- సోనియా రాకను ప్రశ్నించే అర్హత లేదు
- ఉద్యమకారులను గౌరవించింది సోనియానే
- బీజేపీ ఆ బాధ్యతలను విస్మరించింది
- కిషన్ రెడ్డి కామెంట్స్‌పై విజయశాంతి ఫైర్



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో అన్ని పార్టీల ఫోకస్ ఇప్పుడు రాష్ట్ర అవతరణ దినోత్సవం పైనే ఉంది. తెలంగాణ ప్రభుత్వం సోనియా గాంధీని ఈ వేడుకులకు చీఫ్ గెస్ట్‌గా ఆహ్వానించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లి స్వయంగా పిలిచారు. అయితే, ఆమె హాజరవుతారా? లేదా అనే దాని పై ఉత్కంఠ నడుస్తోంది. కానీ.. ఆమె రావాడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోంది. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సోనియా ఎలా హాజరవుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దీనిపై సినీనటి, కాంగ్రెస్ సీనియర్ నేత విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియాను ఆహ్వా నించడాన్ని ప్రశ్నించే అర్హత బీజేపీ లేదని ఆమె స్పష్టం చేశారు. ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని ప్రకటించి బీజేపీ మాట తప్పిందని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ బాధ్యత తీసుకోకుండా పక్కన పెడితే.. ఆ బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని గుర్తు చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా.. తెలంగాణ ఏర్పాటుకు సోనియాగాంధీ ముందు కు వచ్చారని అన్నారు. ప్రాణ త్యాగాలను, తెలంగాణ ఉద్యమకారులను గౌరవించిన ఘనత సోనియాకే దక్కు తుందని రాములమ్మ ట్వీట్ చేశారు. ప్రత్యామ్నాయం లేక పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు బీజేపీ ఓటు వేసిందని విమర్శించారు. నిజానికి తెలంగాణ ఏర్పాటులో బీజేపీ ప్రమేయం ఎక్కడుందని ఆమె ప్రశ్నించారు. ఇది తన ప్రశ్న కాదని.. తెలంగాణ సమాజం, ఉద్యమకారుల ప్రశ్న అని ఆమె అన్నారు. కాబట్టి కాంగ్రెస్‌ను, సోనియాగాంధీని విమర్శించడం మానుకోవాలని బీజేపీ నేతలకు రాములమ్మ సూచించారు.

## సేవా రత్న అవార్డుకు అనూహ్యా రెడ్డి

**జూన్ 22న లండన్‌లో అందుకోనున్న అరుదైన పురస్కారం**



**రవీంద్రభారతి, ప్రజానావ:** యూకే పార్లమెంట్ వారు అందజేసే అరుదైన పురస్కారం 'సేవా రత్న అవార్డు-2024'కు కోవిద సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కళా బంధు, ప్రముఖ సంఘ సేవ కురాలు డాక్టర్ జి.అనూహ్యా రెడ్డి ఎంపికయ్యారు. ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా అందిం చిన సేవలను గుర్తించి హైదరాబాద్ నగరానికి చెందిన కళాబంధు అనూహ్యా రెడ్డిని ఈ అరుదైన పురస్కారానికి ఎంపిక చేశారు. జూన్ 22వ తేదీన లండన్ పార్లమెంట్ వేదికగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ఈ అరుదైన పురస్కారాన్ని ఆమె అందు కోనున్నారు. 2014 నుంచి కోవిద సహృదయ ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్ధంగా ఆమె పేదలకు అందించిన సేవలను సోషల్ మీడియా ద్వారా, వివిధ ఎన్జీ వోల ద్వారా, టెలిఫోనిక్ సర్వేల ఆధారంగా గుర్తిం చిన లండన్ పార్లమెంట్ వారు అనూహ్యా రెడ్డిని ఈ అత్యున్నత పురస్కారంతో సత్కరించనున్నారు.

### ఉపాధి హామీ పథకం
## పనుల ఆకస్మిక తనిఖీ

**కన్నాయిగూడెం, ప్రజానావ:** మండ లంలో బుధవారం రోజున ఐలాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ములుగు జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. ఈ సం దర్భంగా కూలీల హాజరు పట్టిక, పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ, తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఐలాపురం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు జీవన ఆర్థిక పరిస్థితి ఏవిధంగామెరుగుపరచుకోవాలో పలు సూచనలు చేశారు. ఐలాపురం గ్రామంలోని భీమ్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన పాఠశాలను, ఐటీడీఏ ఆశ్రమం పాఠశాలల పరిస్థితులను పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరంలోపు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, గ్రామంలో పారిశుధ్య పనులు నిరంతరం జరగాలని అధికారులను ఆదేశించారు.



## అమెరికా ఆటా వేడుకలకు కడ్తాల్ మాజీ సర్పంచ్

**ఆమనగల్లు, ప్రజానావ:** అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో జూన్ 7, 9 తేదీల్లో అమెరి కా అట్లాంటా నగరంలో జరిగే 18వ అమెరికా తెలుగు యూత్ కన్వెన్షన్ లో పాల్గొనడానికి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి అమెరికా బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జడ్జి రాత పరీక్షలో బీసీలకు అన్యాయం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అర్.కృష్ణయ్య

**ముషీరాబాద్, ప్రజానావ:** జూనియర్ సివిల్ జడ్జి నియామకాలకు సంబంధించి బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడు అర్.కృష్ణయ్య ఆరోపించారు. రాత పరీక్ష, వైవా-వాయిస్‌లో వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు కనీస కటాఫ్ మార్కుల సడలింపు ఇవ్వకపోతే ఎలా ఆని ప్రశ్నించారు. విద్యానగర్ లోని బీసీ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష కోసం ప్రస్తుత నోటిఫికేషన్ లో బీసీ అభ్యర్థులకు మార్కులలో సడలింపు లేకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వ నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సాధారణంగా మార్కుల సడలింపు ఉంటుందని, ఆంధ్రప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాలు సైతం సివిల్ జడ్జి నియామకాల్లో మార్కుల సడలింపు ఇచ్చారని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న జూనియర్ సివిల్ జడ్జి రాత పరీక్షలో బీసీలకు వెంటనే 5 శాతం మార్కుల సడలింపు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జక్కుల వంశీకృష్ణ, గుజ్జ కృష్ణ, అఖిల్ రాజ్, సూర్య జెట్టి, శివ, నీల వెంకటేశ్, అనంతయ్య, రాజ్ కుమార్, నంద గోపాల్, దీపికా బిళ్ళ, కోటేశ్వరీ లతో పాటు పలువురు పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.






## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు
# అన్ని ఏర్పాట్లు చేయాలి

- పరీక్షకు ముందుగానే అభ్యర్థులు కేంద్రానికి చేరుకోవాలి
- ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాలలో కి అనుమతి లేదు
- జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల, ప్రజానావ :** వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. వచ్చే నెల 9 వ తేదీన గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మిని మీటింగ్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్‌తో కలిసి బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాన్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 4699 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, జిల్లా స్థాయి-ంలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ 9398684240 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు. పరీక్ష కేంద్రాలలో టేబుల్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రశ్నపత్రాలను పంపిణి మొత్తం సిసి కెమరాల ద్వారా కెమరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు వచ్చే దివ్యంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని, అలస్యం అయిన వారిని పరీక్షకు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రంవద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షను వ్రాసే వారితో పాటు ఇన్విజిలేటర్లకు సైతం అనుమతిలేదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్‌కు వద్ద తప్ప ఎవ్వరికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్సీఓ శ్రీనివాస్, డీఐఈఓ మోహన్, డీఈఓ రమేశ్ కుమార్, డీటీఓ లక్ష్మణ్, సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.







# వాట్ ఏ ఐడియా!

- ఎన్నికల అదనుచూసి కబ్జాలు
- అధికారులు కూల్చిన ఇళ్లను మళ్లీ ఎప్పటిలాగే నిర్మించిన వైనం
- 45 రోజుల్లోనే పదుల సంఖ్యలో ఇంటి నిర్మాణాలు
- అధికార యంత్రాంగం పూర్తిస్థాయి పర్యవేక్షణ లేక రెచ్చిపోతున్న కబ్జారాయుళ్లు
- షేక్‌పేట్ మండల పరిధిలో ప్రభుత్వ భూముల్లో అడ్డగోలు నిర్మాణాలు

**ఖైరతాబాద్, ప్రజానావ:** ఇంతింతై వటుడింతయై అన్నట్లు కబ్జారాయుళ్లు ఒక్కొక్కటిగా ప్రభుత్వ భూములన్నింటినీ కబ్జా చేసేందుకు పక్క ప్లాన్ రెడీ చేసి అమలుచేశారు. వీరికి ఎన్నికలు కూడా తోడవ్వడంతో వారి కబ్జాలకు ఆదుపులేకుండా పోయింది. అడ్డుచెప్పేవారెవ్వరూ లేకపోవడంతో వారిదే ఇష్టారాజ్యమైంది. నిన్నటివరకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారు ఈ 45రోజుల్లో ఏకంగా నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఇదంతా షేక్‌పేట్ మండలం ఫిల్మ్‌నగర్ పరిధిలోని వినాయకనగర్ బస్తీలో దర్జాగా సాగుతోంది. ఇప్పటికే ఈ అక్రమ నిర్మాణాలపై పలువురు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందజేయగా, వారు ఇలా వచ్చి అలా వెళ్లారనే ఆరోపణలున్నాయి. బస్తీలో ఉన్న మూడు, నాలుగు ఇళ్లను మాత్రమే.. అది కూడా ముందుభాగం మాత్రమే కూల్చి కూల్చనట్టు మమ అనిపించారని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. ఈ భూమిలో కొంత భాగాన్ని అప్పట్లో ప్రభుత్వం కొందరు పేదలకు పట్టాలిచ్చింది. మిగిలిన ఖాళీ స్థలంపై కన్నేసిన కబ్జారాయుళ్లు అధికారుల కన్నుగప్పి కబ్జాకు యత్నిస్తూనే ఉన్నారు. ఇదే విషయమై పలు ఛానెళ్లు, న్యూస్ పేపర్లలో వరుస కథనాలు వచ్చినా ఎలాంటి జంకు లేకుండా వారి పని వారు కనిచ్చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు లోతైన దర్యాప్తు చేయకపోవడం, వారి ముందు కనిపించిన ఒకటి, రెండు అక్రమ నిర్మాణాలే కూల్చి చేతులు దులుపుకోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న కబ్జారాయుళ్లు భూమిని చదును చేసి 50 గజాలకు చొప్పును ఒక ప్లాట్ వేసి అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు అమ్మకాలకు తెర తీశారు. ఇంకొందరైతే ఏకంగా పెద్ద పెద్ద భవంతులను సైతం నెలల వ్యవధిలో నిర్మించారు. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు మాత్రం ఎప్పటిలాగే ఇలా వచ్చి అలా వెళ్తున్నారని ఫిర్యాదు దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో రెవెన్యూ అధికార యంత్రాంగం స్పందించి పూర్తిస్థాయిలో అక్రమ నిర్మాణాలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు.

### కలిసొచ్చిన ఎన్నికలు..

గతంలో భూ కబ్జాకు పాల్పడ్డవారికి వరుస ఎన్నికలు కూడా తోడవ్వడంతో నిర్మాణాలు చేపట్టేందుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయింది. అధికార యంత్రాంగమంతా ఎన్నికల పనుల్లో బిజీగా ఉండడంతో వారు ఆడింది ఆట.. పాడింది పాటైయింది. అయితే ఈ అక్రమ నిర్మాణాలపై అధికారుల తీరు కూడా వివాదాస్పదమవుతోంది. ఫిర్యాదులొచ్చినా కొన్ని నిర్మాణాలనే కూల్చి, మిగతా నిర్మాణాలను టచ్ కూడా చేయకపోవడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇంకొందరైతే మా నిర్మాణాలను కూల్చి.. మిగతా వాటిని ఎందుకు కూల్చడం లేదంటూ అధికారులను నేరుగానే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వాటిని ఎందుకు కూల్చలేదో.. అటువైపు కనీసం ఎందుకు కన్నెత్తి చూడడంలేదో అధికారులకే తెలియాలని ఫిర్యాదు దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉంటే ఇది ప్రభుత్వ స్థలమని తెలియక కొనుగోలు చేసిన పలువురు అమాయక ప్రజలు మాత్రం అరిగోస పడుతున్నారు. మా గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అధికారుల చుట్టూ రోజుల తరబడి తిరుగుతూనే ఉన్నామంటూ కన్నీరు మున్నీరవుతున్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు
# సకాలంలో పూర్తిచేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- ప్రభుత్వ పాఠశాలల్లో పనుల పరిశీలన

**తంగళ్లపల్లి/ ముస్తాబాద్, ప్రజానావ :** అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి, నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ముస్తాబాద్ మండలం పోత్గల్, చీకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద విద్యుత్ పరికరాలు, తాగునీటి వసతి ఏర్పాటు, మరుగుదోడ్ల కు మరమ్మతు ఇతర పనులు కొనసాగుతుండగా, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



### గడువులోగా యూనిఫామ్స్ అందించాలి

గడువులోగా యూనిఫామ్స్ అందించాలని కలె క్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్ల పల్లి మండలం మండేపల్లి లోని భాగ్యలక్ష్మి మహిళ శక్తి టైలరింగ్ సెంటర్, ముస్తాబాద్ మండలం గూడెంలోని శ్రీ వీరాంజనేయ మహిళ శక్తి టైలరింగ్ సెంటర్లలో స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ కుడుతుండగా కలె క్టర్, అదనపు కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో మాట్లాడారు. రోజు ఎన్ని కుడుతా రని, ఎన్ని రోజులు ఉపాధి దొరుకుతుంది? మిగితా రోజుల్లో ఏం చేస్తారో అడిగి తెలుసుకు న్నారు. యూనిఫామ్స్ త్వరితగతిన కుట్టి ఇవ్వా లని సూచించారు. జిల్లావ్యాప్తంగా 41, 680 యూనిఫామ్స్ కుట్టడం లక్ష్యం కాగా, ఇప్పటి దాకా 20, 314 పూర్తి అయ్యాయి. మొత్తం జిల్లాలో 38 మహిళ సమాఖ్యాల పరిధిలోని 536 మంది మహిళలకు ఉపాధి లభిస్తుంది. ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేశ్ కుమార్, ఆర్అండ్ బీ డీఈ నాగరాజు, డీపీఎం సుధారాణి, ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రన్నింగ్ విమానం ఇంజిన్‌లోకి వెళ్లాడు



**ఆమ్‌స్టర్‌డామ్:** ఓ వ్యక్తి రన్నింగ్ విమానం ఇంజిన్‌లోకి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన ఘటన నెదర్లాండ్‌లోని ఆమ్‌స్టర్‌డామ్ విమానాశ్రయరంలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని డచ్ ఫ్లాగ్‌షిప్ క్యారియర్ కేఎల్ఎం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. అయితే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ విమానం మధ్యాహ్నం 2.25 గంటలకు డెన్మార్క్‌లోని బిలుండ్‌కి విమానాశ్రయం నుంచి బయల్దేరాల్సి ఉంది. కాగా, ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులను దింపి పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మరోవైపు మృతి చెందిన వ్యక్తికి సంస్థ సంతాపం తెలిపింది. ఇదిలాఉంటే ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ప్రయాణికుడా లేక ఉద్యోగి అనేది తెలియాల్సి ఉంది.



## పోచమ్మ తల్లి బోనాల ఉత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రజానావ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని కొనాయపల్లిలో లక్కామారు మున్నూరు కాపు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోచమ్మ బోనాల మహొత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు పడి రైతులు, ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు.



## హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

- వేములవాడ హిందూ ఉత్సవ సమితి

**వేములవాడ, ప్రజానావ:** వచ్చే నెల 1న జరగబోయే పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేములవాడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేములవాడ పట్ట ణంలోని భీమేశ్వరాలయం నుంచి మొదలై పట్టణ పురవీ ధుల గుండా ఈ శోభాయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, హనుమాన్ దీక్షాపరులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.




## నిమ్మపల్లిలో ఎల్ఎంపీ సర్వే

**కోనరావుపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బుధవారం ఎల్ఎంపీ సర్వే నిర్వహించారు. ప్రతి నెల తప్పకుండా ఎల్ఎంపీ తేదీలను ఆశావర్కర్లు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎల్ఎంపీకి సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా ఉన్నందున ఏఎన్ఎం, ఆశావర్కర్లను అభినందించారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రంలో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని సందర్శించి సంబంధిత హెల్త్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరోజ, సుష్మ, ఆశావర్కర్లు గీతాంజలి, సువర్ణ, సంతోష, రేణుక, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లోయలో పడ్డ బస్సు..
### 28 మంది మృతి

**కరాచీ :** పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ బస్సులో అదుపుతప్పి లోయలో పడిపో యింది. ఈ దుర్ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. నిర్లక్ష్యంగా డ్రైవిం గ్ చేయడం వల్లే ఈ ప్రమా దం జరిగినట్లు సమాచారం. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టా సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇక వివారాల్లోకి వెళ్తే.. టర్బాట్ నుంచి క్వెట్టాకు ఓ బస్సు వెళ్తోంది. కనుమ మార్గం గుండా ప్రయా ణిస్తుండగా.. సడన్‌గా అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 28 మంది ప్రయాణికులు అక్కడిక్కడే మృతి చెందగా.. మరో 22 మందికి తీవ్ర గాయాల య్యా యి. సమాచారం మేరకు ఘటనాస్థలనానికి చేరుకున్న సహాయక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రు లను ఆస్పత్రికి తరలించారు. ఇదిలాఉండగా.. ఇటీవల బాల్టిస్థాన్‌లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. రోడ్డుపై వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 20 మంది చనిపోయారు.

# పుష్ప-2.. సూసేకి అగ్గిరవ్వ పాట విడుదల




అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ సీక్వెల్ 'పుష్ప 2' ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలోని తొలిపాట విడుదలై ఇప్పటికే రికార్డులు సృష్టిస్తుండగా.. ఇప్పుడు రెండో సాంగ్ కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి..' అంటూ సాగే కపుల్ సాంగ్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పుష్ప.. పుష్పరాజ్ .. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డే షేకయింది. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామి' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాషల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు.



## చూడబోతే వారంరోజుల్లోనే పెళ్లి చేసేలా ఉన్నారు

### సోషల్ మీడియా వార్తలపై జాన్వీ కపూర్ వ్యాఖ్య

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో తరచూ చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో భాగంగా ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లిపై వచ్చిన రూమర్స్‌కు చెక్ పెట్టారు. 'ఇటీవల నా పెళ్లికి సంబంధించిన వార్తలు కొన్ని చదివాను. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు రాశారు. పలు ఇంటర్వ్యూల్లో చెప్పిన రెండు, మూడు కథనాలు మిక్స్ చేసి అలా రాశారు. నాకు తెలియకుండానే వారంలో పెళ్లి కూడా చేసేలా ఉన్నారు. నేను ప్రస్తుతం కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్నా' అని చెప్పారు. దీంతో ఈ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఇక ఇటీవల జాన్వీ పెళ్లిపై ఓ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై పెట్టారు.మరోవైపు జాన్వీ తాజాగా సోషల్‌మీడియా వెబ్‌సైట్ రెడిట్(ఖీ।టటతిబి)లో యూజర్లతో చిట్‌చాట్ చేశారు. ఇందులో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన ఫన్నీ రిప్లై వైరల్‌గా మారింది. 'మనం డేట్‌కు వెళ్దామా? అది మంచి స్టోరీ అవుతుంది' అని ఓ యూజర్ అడగ్గా దానికి జాన్వీ సరదాగా స్పందించారు. 'నువ్వు గొడ్డలితో నరికి చంపేసే హంతకుడివి అయితే ఎలా?' అన్నారు. రెడిట్‌ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని జాన్వీ వెల్లడించారు. సోషల్ మీడియా అంటే భయమని ఈ 'దేవర' భామ తెలిపారు. జాన్వీ ప్రస్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మే31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు తెలుగులోనూ రెండు సినిమాల్లో నటిస్తున్నారు.



## రేవ్ పార్టీ కేసులో నటి హేమకు మరోమారు నోటీసులు

టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సీసీబీ (అఅః) నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే మే 27 న వైరల్ ఫీవర్ వల్ల తాను విచారణకు రాలేనంటూ, కొంత సమయం కావాలని కోరుతూ బెంగుళూరు పోలీసులకు లేఖ రాసింది హేమ. దానిని పరిగణలోకి తీసుకున్న పోలీసులు మరోసారి హేమకు నోటీసులు జారీ చేశారు. మరి ఈసారి హేమ ఎలా స్పందిస్తారో చూడాలి. బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీలో పలువురు సెలబ్రిటీలతోపాటు నటి హేమ కూడా ఉందని టాక్ రావడంతో ఎలర్ట్ అయిన హేమ ఓ ఫేక్ వీడియో రిలీజ్ చేసి హైదరాబాద్‌లోనే ఓ ఫామ్‌హౌస్‌లో చిల్ అవుతున్నాని తెలిపింది. అయితే అక్కడున్న వారిలో హేమ కూడా ఉందని మాదక ద్రవ్యాలు సేవించిందని ఆ సాయంత్రానికే పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు ఆమెను విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసిన సంగతి విధితమే!

## మహారాజా చిత్రంలో విజయ్ సేతుపతి

పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న తమిళ నటుల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ సేతుపతి. తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, తెలుగు భాల్లో ఓ వైపు హీరోగా.. మరోవైపు నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి మక్కళ్ సెల్వన్ 50 నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి మహారాజా టైటిల్‌తో వస్తోంది. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ అందించింది మక్కళ్ సెల్వన్ టీం. నిరీక్షణ దాదాపు ముగిసిపోయింది. మహారాజా ట్రైలర్ రేపు సాయంత్రం 5 గంటలకు రాబోతుందని మేకర్స్ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. ముఖంపై గాట్లతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని స్టన్నింగ్‌గా కనిపిస్తూ సినిమా ట్రైలర్‌పై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు.ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రక్తపు మరకలతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని హెయిర్ సెలూన్ ఛైర్‌పై కూర్చున్నాడు.




# త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ

### నందమూరి బాలకృష్ణ వెల్లడి

దివంగత నటుడు నందమూరి తారక రామారావు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ.. అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించడంలో ఫుల్ బిజీగా ఉన్నాడు బాలకృష్ణ. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109లో నటిస్తున్నాడని తెలిసిం దే. అయితే బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశంపై మాత్రం ఎప్పుడు ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉ న్నా.. క్లారిటీ మాత్రం మిస్సవుతుంది. చాలా కాలంగా డైలమాలో ఉన్న అభిమానులకు మోక్షజ్ఞ ఎంట్రీ త్వరలోనే ఉండబోతుందం టూ క్లారిటీ ఇచ్చాడు బాలకృష్ణ. విశ్వక్‌సేన్ నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడని తెలిసిందే. ఈ సందర్భం గా బాలయ్య మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో నాకు మంచి అనుబంధం ఉన్న కొద్దిమందిలో విశ్వక్‌సేన్ ఒకరు. ప్రేక్షకులకు ఏదైనా కొత్తదనంతో కూడిన వినోదం అందించాలని ప్రయత్నిస్తుంటారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రేక్షకులకు పక్కా వినోదాన్ని పంచుతుం దని విశ్వసిస్తున్నానన్నాడు. ఇండస్ట్రీకి త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, అడివిశేష్ లాంటి యాక్టర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని నేనెప్పుడూ మోక్షజ్ఞకు చెప్తుంటా. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నవతరం కథలను అందించేలా యాక్టర్లు తమను తాము మార్చుకోవాలని సూచించారు. ఆడి యెన్స్ త్వరలోనే విశ్వక్‌సేన్, బాలకృష్ణ కాంబోను చూస్తానని.. దీని ప్రకటన కూడా త్వరలో ఉండబోతుందని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు.



## మహారాణిగా వస్తోన్న బాలీవుడ్ నటి కాజోల్

బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్రలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'మహారాజ్ఞి'. చరణ్‌తేజ్ ఉప్పల పాటి దర్శకుడు. ప్రభుదేవా, సంయుక్త, నసీరుద్దీషా, జిషుసేన్ గుప్త, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. సినిమాకు సంబంధించిన పాత్రలను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఈ టీజర్‌లో కాజోల్ యాక్షన్‌తో అదరగొట్టారు. హిందీతో పాటు, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.





# క్రీడారంగానికి ప్రోత్సాహం పెరగాలి

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

**నిజామాబాద్, ప్రజానావ:** క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావి క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలవలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. హైదరాబాద, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. నిజామబాద్ నుంచి సౌమ్య ఫుట్‌బాల్‌కు ఎన్నిక కావడం ఆనందించదగ్గ విషయం. అలాగే మాలావత్ పూర్ణ అంతర్జాతీయంగా పర్వతారోహకులుగా పేఎన్నిక గనడం స్ఫూర్తిదాయకం. ఇలాంటి వారికి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా దోహదపడింది. క్రీడా రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించడం ద్వారా వారిలో ప్రోత్సాహాన్ని నింపాలి. దొంగ సర్టిఫికెట్లకు అవకాశం లేకుండా నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. విద్యా ఉద్యోగాల్లో క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్లను వర్తింపచేస్తే మరింత మంచి ఫలితాన్ని రాబట్టగలం. ఇది క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని విద్యారంగ నిపుణులు సైతం అభినందిస్తున్నారు. ఇది ఓ రకంగా క్రీడాకారులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా చూడాలి. దీంతో తమకు ఉద్యోగాలు దక్కగలవన్న భరోసా వారిలో ఏర్పడుతుంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత పలు సందర్భాల్లో క్రీడారంగ రిజర్వేషన్లపై అనేక విజ్ఞప్తులు వచ్చాయి. ఇలా అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి.

# ఇంటిని ఖాళీ చేయించాలని జేసీ ఫిర్యాదు

## తప్పడు పత్రాలతో కోర్టుకు ఎక్కారని ఆరోపణ



**హైదరాబాద్, ప్రజానావ:** మాజీ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఓ ఇంటి వివాదంపై పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. హైదరాబాద్‌లో ఉన్న తన ఇంటిని ఓ ఫ్యామిలీ ఖాళీ చేయకపోగా... తన సంతకాలు ఫోర్జరీ చేసిందని ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ రోడ్డు నెంబర్ 62లో జేసీ దివాకర్‌రెడ్డికి ఓ ఇల్లు ఉంది. దీన్ని సాహితీ లక్ష్మీనారాయణ అనే ఫ్యామిలీకి అద్దెకు ఇచ్చారు. ఇప్పుడు వివాదానికి కేంద్రం బిందువు ఈ ఇల్లే. అద్దెకు ఇల్లు ఇచ్చినప్పుడు మూడేళ్లకు ఒప్పందం చేసుకున్నారు. మూడేళ్ల పాటు ఎలాంటి సమస్య రాలేదు. మూడేళ్ల గడవు తీరిపోయి ఏడాది దాటింది. అంటే 2023 మేలోనే ఒప్పందం గడువు ముగిసింది. అప్పటి నుంచి ఇల్లు ఖాళీ చేయాలని సాహితీ లక్ష్మీనారాయణ ఫ్యామిలీని జేసీ దివాకర్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు పట్టించుకోలేదు. అద్దె ఒప్పంద గడువు ముగిసినా తన ఇల్లు ఖాళీ చేసి ఇవ్వడం లేదని జేసీ దివాకర్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కేసు మరో మలుపు తిరిగింది. కోర్టుకు జేసీ దివాకర్ రెడ్డి పేరుతో ఉన్న ఒప్పందం కోర్టు సమర్పించినట్టు నోటీసులు వచ్చాయి. గడువు తీరక ముందే ఖాళీ చేయించడం సరికాదని సమాధానం చెప్పాలని అందులో ఉంది. అది చూసి షాక్ తిన్న జేసీ దివాకర్ రెడ్డి ఆ డాక్యుమెంట్స్‌ను ఒకటి పదిసార్లు చెక్ చేశారు. అప్పుడుగానీ అర్థం కాలేదు అది తప్పుడు డాక్యుమెంట్ అని. బూదాటి లక్ష్మీనారాయణ, అతని కుమారుడు సాత్విక్ తన సంతకాన్ని ఫోర్జరీ చేసి సివిల్ కోర్టులో పిటిషన్ వేసినట్టు గుర్తించారు. అందులో తేదీ కూడా 2021 నాటిదిగా గమనించారు. దీని ఆధారంగానే కోర్టు నోటీసులు పంపించిందని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. ఒప్పందం ప్రకారం గడువు ముగిసేలోపు ఇల్లు ఖాళీ చేసి ఇవ్వకపోవడం ఒక తప్పు అయితే... తన సంతకాలను ఫోర్జరీ చేయడం నేరమని జేసీ దివాకర్ రెడ్డి తెలిపారు. జేసీ దివాకర్ రెడ్డి ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం కేసు రిజిస్టర్ అయితే ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందీ వివాదం. లక్ష్మీనారాయణ, సాత్విక్‌తోపాటు వాళ్ల లాయర్ మహమ్మద్ షాజుద్దీన్ తప్పుడు సమచారంతో కోర్టును కూడా మోసగించారని తన ఫిర్యాదులో జేసీ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదం కాదు.. హత్యనే

## హత్య కోణంలో విచారించాలని బాధితుల ఆందోళన

**ఖమ్మం, ప్రజానావ :** రఘునాథపాలెం మండలం హర్యాతండాలో నిన్న జరిగిన కారు ప్రమాద ఘటనపై మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. భర్తే హత్య చేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపిస్తూ మృతురాలు కుమారి కుటుంబ సభ్యులు ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ప్రమాదంలో తల్లి, ఇద్దరు చిన్నారులు మృతి చెందారని, కానీ పిల్లల శరీరంపై చిన్న గాయం కూడా లేదన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగితే చిన్నగాయమూ అవ్వద్దా అంటూ ప్రశ్నిస్తున్నారు. భర్త ప్రవీణ్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని పక్కా ప్లాన్ ప్రకారమే భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేసి ప్రమాదంగా చిత్రీకరించాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్యాతండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు కృషిక(5), క్రితన్య(2)తో సహా తల్లి కుమారి(25) అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే. భర్త స్వల్పగాయాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రవీణ్.. హైదరాబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే బాధితుడి వాదన మరోలా ఉంది. కుక్క అడ్డురావడంతో తప్పించబోయి చెట్టును ఢీకొట్టినట్లు భర్త ప్రవీణ్ చెప్తున్నారు.

# కార్పొరేట్ స్కూళ్ల దోపిడీకి

- ధనార్జనే ధ్యేయంగా ఫీజుల వసూళ్లు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వాధికారులు

# కళ్లెం వేసేదెవరు?

**జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. అకడమిక్ కేలండర్‌ను ఇటీవలే ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ మాత్రం చేయడం లేదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి కార్పొరేట్ స్కూళ్ల నుంచి వాటాలు ముట్టేవని, అందువల్ల ఫీజులను తగ్గించలేకపోయారు. అలాగే కార్పొరేట్ స్కూళ్లు తమ ఇష్టానుసారం ఫీజులను నిర్ణయిస్తున్నాయి. విధిలేక కొందరు తల్లిదండ్రులుఉ చెమటోడ్చి పిల్లల చదువల కోసం వెచ్చిస్తున్నారు. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకుంటుందా లేదా అన్నది మరో పక్షం రోజుల్లో తేలనుంది.**

**- ఖైరతాబాద్, ప్రజానావ**




ఇప్పటికే వచ్చే ఏడాదికి సంబంధించి అడ్మిషన్ల వ్యవహారం పూర్తయ్యింది. ప్రైవేట్ స్కూళ్లు యధావిధిగా వసూళ్లకు తెగబడ్డాయి. వివిధ రకాల ఫీజులు, తదితరాలతో తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో వీరి దృష్టి అంతా వసూళ్లపైనే ఉంది. విద్యార్థులు, టీచర్లపై వారికి దృష్టి ఉండడం లేదు. టీచర్లకు సకాలంలో జీతాలు ఇవ్వాలన్న లక్ష్యం పక్కకు పోయింది. కరోనా కాలంలో తామే దివాళా తీసామని ఏడుపు మొఖాలు పెడుతున్నాయి. ఫీజలును పెంచేసి డబ్బులు లాగేయాలన్న లక్ష్యంతో కార్పోరేట్ స్కూళ్లు తల్లిదండ్రులను వేధించడం అలవాటుగా చేసుకున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ డబ్బు కోసం విద్యావ్యాపారాన్ని నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు. తమ ఫీజులను రాబట్టుకనే క్రమంలో వారు ఎంత కఠినానికైనా దిగజారుతున్నారు. అంతా మీ పిల్లల కోసమే అని చెప్పి పరోక్షంగా తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో ఫీజుల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం రంగంలోకి దిగాలి. ఇబ్బడిముబ్బడిగా లక్షల్లో పెంచేసిన ఫీజులను నియంత్రించాలి. అదే క్రమంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు చదువును కొనే దుస్థితి నుంచి బయటపడేలా చేయాలి. సామాన్యులకు చదవును దగ్గర చేసేందుకు ఎంతయినా ఖర్చు చేయాలి. అప్పుడే విద్యారగం పటిష్టం కాగలదు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గగలదు. లేకుంటే విద్య కోసం పేదలు సైతం లక్షల్లో ఖర్చు చేసేందుకు అప్పుల బారిన పడుతున్నారు. కార్పోరేట్ స్కూళ్ ఫీజు దోపిడీలను అరికట్టాలి. నిర్ణీత ఫీజులు ఉండేలా చూడాలి. అందుకు తెలుగు రాష్ట్రాల్లో గట్టి కృషి జరగాలి. గతంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్క లేదు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇంతటి ఉదాత్తమైన పథకం ఎందుకనో ముందుకు సాగడం లేదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుందని తెలిసినా దాని గురించి పట్టించుకోవడం లేదు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు సర్కార్ స్కూళ్లోనే లభించాలి. గతంలో బాగా పనిచేసిన ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేయకుండా ముందస్తు చర్యలకు దిగాలి. ప్రముఖులు లేదా నిపుణుల సలహాలతో ముందుకు సాగాలి. సామాన్యులకు విద్యను చేరువచేసే లక్ష్యంతో అనేక విధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలన్నీ పూర్తిగా మార్చేందుకు పక్కాగా కార్యక్రమం అమలు చేయాలి. నిధుల కేటాయింపులో విద్యారంగాలకు పెద్దపీట వేయాలి. ప్రతి పిల్లాడిని చదివించడమే కాదు.. వారు భావితరంతో పోటీ పడాలన్న లక్ష్యం మేరకు ముందుకు సాగేలా చేయాలి. వీటన్నింటితో పాటు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేయాలి.. దీంతో కార్పోరేట్ స్కూళ్ల ఫీజు దోపిడీకి కళ్లెం పడనుంది. వేలకోట్లు ప్రజల నుంచి పీలుస్తున్న విద్యాసంస్థలకు ముకుతాడు పడనుంది. ప్రభుత్వమే నాణ్యమైన విద్యను, ఇంగ్లీష్ మీడియాన్ని ప్రకటించి ముందుకు సాగితే విద్యారంగంలో విప్లవం రాకమానదు.

# పోలీస్ కస్టడీకి ఏసీపీ ఉమామహేశ్వర రావు

## అక్రమాస్తులపై కూపీ లాగుతున్న అధికారులు





**హైదరాబాద్, ప్రజానావ:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర రావును పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఉమా మహేశ్వరరావుని ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు. ఉమా మహేశ్వరరావును ముగ్గురు అధికారుల బృందం విచారణ చేస్తోంది. ఉమామహేశ్వరరావు భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. బినామీ ఆస్తులపై కూడా ఏసీబీ విచారణ చేస్తోంది. రెండు బ్యాంక్ లాకర్లను ఏసీబీ అధికారులు ఓపెన్ చేయనున్నారు. ఏసీబీ విచారణలో మరి కొంత మంది బినామీలు వ్యవహారం బయటపడే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నంలో ఏసీపీగా పని చేసిన సమయంలో జరిగిన అక్రమాలపై లోతుగా విచారణ నిర్వహిస్తున్నారు. అక్రమాస్తుల వివరాలను వెలికి తీసేందుకు ఏసీపీని తమ కస్టడీకి అప్పగించాలంటూ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు సానుకూలంగా స్పందించి.. మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ నెల 22న ఆయన నివాసంలో అధికారులు సోదాలు చేసి రూ. 3.95 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ఆ వెంటనే ఏసీపీని అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా.. ఉమా మహేశ్వరరావుకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. చంచల్‌గూడ జైలులో ఉన్న ఆయనను నేడు అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

## ● మధ్యంతర బెయిల్ పొడిగింపునకు నో ● 2న యధావిధిగా లొంగిపోవాలని ఆదేశం





**న్యూఢిల్లీ, మే 29 :** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది. కేజ్రీవాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజ్రీవాల్‌కు ఇచ్చింది. కేజ్రీవాల్ దరఖాస్తు విచారణకు అర్హమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు. మే 17న పీఎంఎల్ఏ కేసులో అతని అరెస్టు చట్టబద్ధత పై సవాలు చేస్తూ ఈడీపై ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం, సుప్రీంకోర్టులోని మరో బెంచ్ కూడా కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ను సంప్రదించాలని కోరింది. అరవింద్ కేజ్రీవాల్ అకస్మాత్తుగా ఆరేడు కిలోల బరువు తగ్గినందున అనేక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ వ్యవధిని ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తిరిగి జైలుకు వెళ్లేందుకు కోర్టు నిర్దేశిరచిన జూన్ 2న కాకుండా జూన్ 9న లొంగిపోవాలని కేజ్రీవాల్ మే 26న దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అతని బరువు ఆరేడు కిలోల వరకు తగ్గిందని, అతని కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని, ఇది తీవ్రమైన కిడ్నీ, గుండె జబ్బులు, క్యాన్సర్‌కు కూడా సూచిక అని పిటిషన్‌లో పేర్కొంది. ముఖ్యమంత్రికి పీఈటీ-సీటీ స్కాన్‌తోపాటు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మే 10న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జూన్ 1వ తేదీ వరకు అంటే 21 రోజుల వరకు కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దాని ప్రకారం జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. దీనికి ఒకరోజు ముందుగా ఏడో, చివరి దశ ఓటింగ్ జరగనుంది.



# ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి.. పాత్రధారి కేసీఆర్

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు

**జగిత్యాల, ప్రజానావ:** ట్యాపింగ్‌లో ప్రధాన బాద్యుడు కేసీఆరేనని మాజీ సీఎం కేసీఆర్ పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇందులో ప్రధాన సూత్రధారి, దోషి కూడా కెసిఆర్ అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ స్వయంకృపారాధం వల్లే అధికారం కోల్పోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐ విచారణ చేపట్టాలని కోరారు. దేశంలో ప్రధాని మోదీ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. గతంలో ఆంధ్రా సినిమాలకు పన్ను మినహాయింపు ఇచ్చిన బీఆర్ఎస్.. ఇప్పుడు రాష్ట్రగీతాన్ని కీరవాణితో పాడించడాన్ని తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు జీవన్ రెడ్డి. అన్ని వర్గాల్లో ఆర్థిక వెనుకబడిన వారికి ఇచా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు.

# బాపట్లలో ఈతకు వెళ్లి నలుగురు గల్లంతు

**బాపట్ల, ప్రజానావ:** జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బాపట్ల – గుంటూరు రోడ్ లోని నాగరాజు కాల్వలో ఈతకు వెళ్లిన నలుగురు యువకులు గల్లంతు అయ్యారు. అయితే, గల్లంతైన యువకులు హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లికి చెందిన వాసులుగా గుర్తించారు. బాపట్లలోని సూర్యలంక తీరానికి విహార యాత్రకు వచ్చి సమీపంలోని కాలువలో ఈతకు దిగి యువకులు కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారి పేర్లు సన్నీ, సునీల్, కిరణ్, నందు అని గుర్తించారు. మొత్తం నలుగురు గల్లంతు కాగా, అందులో 10 సంవత్సరాల బాలుడితో పాటు ముగ్గురు యువకులు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. నలుగురు మృతదేహాల కోసం గజ ఈతగాళ్లతో వెతికిస్తున్నారు. దీంతో కాల్వ దగ్గర భారీగా ప్రజలు గుమిగూడటంతో పోలీసులు వారిని అదుపు చేస్తున్నారు. కాగా, సంఘటన ప్రదేశంలో మృతుల కుటుంబీకుల రోధనలతో మర్మోగిపోతుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

www.prajanaava.in | హైదరాబాద్ గురువారం, మే 30, 2024 | ప్రజా నావ
ప్రతి అక్షరం జనం కోసం..




# హైదరాబాద్ అదరహో

- ఐపీఎల్‌లో అంచనాలకు మించి రాణించిన ఆరెంజ్ ఆర్మీ
- తొలి మ్యాచ్ నుంచే అదరగొట్టిన ఆటగాళ్లు
- విధ్వంసకర బ్యాటింగ్‌తో రికార్డులు తిరగరాసిన ఓపెనర్లు




**హైదరాబాద్ స్పోర్ట్స్ :** ఐపీఎల్ సీజన్17లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అంచనాలకు మించి రాణించింది. ప్లేఆఫ్ బెర్త్‌ను దక్కించుకోవడమే కష్టమనీ టోర్నీ ఆరంభానికి ముందు అందరూ భావించారు. అయితే ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ అసాధారణ ఆటతో ఏకంగా రన్నరప్‌గా నిలిచి టోర్నీలో పెను ప్రకంపనలు సృష్టించింది. స్టార్ ఆటగాళ్లతో కూడిన చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో వంటి పెద్ద జట్లు నాకౌట్ రేసుకు అర్హత సాధించడంలో విఫలమయ్యాయి. అయితే ఏమాత్రం అంచనాలు లేని హైదరాబాద్, కోల్‌కతా, రాజస్థాన్, బెంగళూరు జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధించి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. కోల్‌కతా నైట్‌రైడర్స్ అయితే ఏకంగా ట్రోఫీని సాధించి పెను సంచలనమే సృష్టించింది. ఫైనల్లో హైదరాబాద్‌ను చిత్తుగా ఓడించి తన ఖాతాలో మూడో ఐపీఎల్ ట్రోఫీని జత చేసుకుంది. మరోవైపు సన్‌రైజర్స్ కూడా రన్నరప్‌గా నిలిచి సత్తా చాటింది.

**బ్యాటింగ్‌లో ప్రకంపనలు..**

ఈ సీజన్‌లో హైదరాబాద్ లీగ్ దశలో రెండో స్థానాన్ని దక్కించుకోవడం గొప్ప అంశంగానే చెప్పాలి. కొన్ని సీజన్‌లుగా సన్‌రైజర్స్ ఆశించిన స్థాయిలో రాణించలేక పోతోంది. ప్రతి సీజన్‌లో కిందటి నుంచి రెండు, మూడు స్థానాల్లో నిలవడం అలవాటుగా మార్చుకుంది. కానీ ఈసారి మాత్రం తొలి మ్యాచ్ నుంచే అద్భుత ఆటతో అలరించింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మల బ్యాటింగ్‌ను ఎంత పొగిడినా తక్కువే. హెడ్, అభిషేక్‌లు విధ్వంసక బ్యాటింగ్‌తో ఐపీఎల్ చరిత్రలోనే ఎన్నో రికార్డులను తమ పేరిట లిఖించుకున్నారు. ఇద్దరు ప్రతి మ్యాచ్‌లోనూ విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించారు. తొలి బంతి నుంచే ప్రత్యర్థి జట్ల బౌలర్లపై తమ ప్రతాపాన్ని చూపించారు. అభిషేక్, హెడ్‌ల దూకుడైన బ్యాటింగ్‌తో హైదరాబాద్ ఐపిఎల్ చరిత్రలోనే రెండు సార్లు అత్యధిక పరుగుల రికార్డును తిరగరాసింది. మరే జట్టు కూడా సన్‌రైజర్స్ మాదిరిగా విధ్వంసక బ్యాటింగ్‌ను కనబరచలేక పోయింది. వీరితో పాటు ఐడెన్ మార్‌క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్‌రెడ్డి తదితరులు కూడా విధ్వంసక బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. ఆరంభ మ్యాచుల్లో బాగానే ఆడిన మార్‌క్రమ్ తర్వాత పేలవమైన బ్యాటింగ్ నిరాశ పరిచాడు. అయితే క్లాసెన్ మాత్రం చివరి మ్యాచ్ వరకు నిలకడైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. హైదరాబాద్ ఫైనల్ చేరిందంటే అందులో క్లాసెన్ పాత్ర కూడా చాలా కీలకమని చెప్పాలి. పలు మ్యాచుల్లో అతని జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. క్లాసెన్, అభిషేక్, హెడ్, మార్‌క్రమ్‌లు అద్భుత బ్యాటింగ్‌ను కనబరచడం వల్లే సన్‌రైజర్స్ నిలకడైన విజయాలు సాధించిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సమద్, షాబాజ్, రాహుల్ త్రిపాఠిలు కూడా తమవంతు పాత్ర పోషించారు.

**కమిన్స్ ముద్ర..**

ఇక హైదరాబాద్ ఫైనల్‌కు చేరిందంటే దానికి ప్రధాన కారణం ప్యాట్ కమిన్స్ సారథ్య ప్రతిభ కారణమని చెప్పాలి. మినీ వేలం పాటలో హైదరాబాద్ కళ్లు చెదిరే ధరకు కమిన్స్‌ను సొంతం చేసుకుంది. కేవలం కెప్టెన్సీ ప్రతిభను దృష్టిలో పెట్టుకుని కమిన్స్‌ను భారీ మొత్తం ధరకు కొనుగోలు చేసింది. కమిన్స్ కూడా జట్టు యాజమాన్యం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాడు. అద్భుత కెప్టెన్సీతో జట్టును విజయపథంలో నడిపించాడు. కమిన్స్ చేరికతో సన్‌రైజర్స్‌కు ఉన్న కెప్టెన్సీ సమస్య దాదాపు తీరిపోయిందనే చెప్పాలి. సందర్భోచితంగా నిర్ణయాలు తీసుకుంటూ జట్టును ముందుకు నడిపించిన తీరును ఎంత ప్రశంసించినా తక్కువే. కమిన్స్ బౌలర్‌గా పెద్దగా ప్రభావం చూపక పోయినా కెప్టెన్‌గా మాత్రం విజయవంతమయ్యాడనే చెప్పాలి. ఒక మాటలో చెప్పాలంటే ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తనకు చెల్లించిన భారీ ధరకు తగిన న్యాయం చేశాడని చెప్పొచ్చు. ఆటగాళ్లలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారి నుంచి మెరుగైన ప్రదర్శనను రాబట్టిన ఘనత కమిన్స్‌కు దక్కుతోంది. ఈ సీజన్‌లో హైదరాబాద్ ఛాంపియన్‌గా నిలవక పోయినా జట్టుగా అద్భుత ప్రతిభను కనబరిచిందని చెప్పక తప్పదు.



# ప్రాక్టీస్ ప్రారంభించిన టీమిండియా

**న్యూయార్క్ :** అమెరికా, వెస్టిండీస్‌లో జూన్ 2న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ కోసం భారత క్రికెట్ జట్టు మంగళవారం స్థానిక కాలమానం ప్రకారం న్యూయార్క్‌లో శిక్షణను ప్రారంభించింది. ఆతిథ్య అమెరికా, కెనడా మధ్య జరిగే గేమ్ తో ఈ మెగా ఈవెంట్ మొదలు కానుంది. భారత ఆటగాళ్ల తొలి బ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబే, ఆపై సూర్యకుమార్ యాదవ్, పేస్ బౌలర్ హెడ్ జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరితో పాటు హార్దిక్ పాండ్య కూడా శిక్షణలో కనపడ్డాడు. ఈ టోర్నమెంట్ కోసం వారి సన్నాహాల్లో భాగంగా టీం కఠినమైన శిక్షణను తీసుకుంటుంది. క్రికెటర్లు ట్రైనింగ్ సెషన్ నుంచి కొన్ని చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. జస్ప్రీత్ బుమ్రా తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని చిత్రాలను పంచుకున్నారు. అక్కడ ఆటగాళ్లు జాగింగ్ చేస్తూ, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు జట్టు ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనపడుతుంది. సూర్యకుమార్ యాదవ్ కూడా న్యూయార్క్ లోనీ మొదటి శిక్షణా సెషన్ నుండి కొన్ని చిత్రాలను పోస్ట్ చేశారు. రోహిత్ అండ్ టీం.. ఐర్లాండ్, కెనడా, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, ఆతిథ్య సహ -హోస్ట్ అమెరికాతో పాటు గ్రూప్ ఏలో ఉన్నారు. జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్ తో టీమిండియా టోర్నమెంట్ ను ప్రారంభించనుంది. దానికి ముందు జూన్ 1న వార్మప్ గేమ్ లో బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది. 2021 సెమీఫైనల్ లో ఇంగ్లండ్ చేతిలో 10 వికెట్ల తేడాతో పరాజయం పాలైన సంగతి తెలిసిందే. 2007 లో భారతదేశం %u%20 ప్రపంచ కప్ విజయం ఐసీసీ ఈవెంట్ టీ20 ఫార్మాట్‌లో సాధించిన ఏకైక ట్రోఫీ. ఆ తర్వాత ఐసీసీ నుండి 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చాయి.

# 16 ఏండ్ల నిరీక్షణ ఫలించేనా..




టీం ఇండియా 2007లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలో పొట్టి ప్రపంచ కప్ నెగ్గింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు మళ్లీ టీ 20 వరల్డ్ కప్ గెలవలేదు. 2014లో ఫైనల్ చేరిన శ్రీలంక చేతిలో ఓడిపోయింది. 2016లో సెమీస్‌లో వెస్టిండీస్‌పై ఓడి ఇంటి బాట పట్టింది. ప్రతిసారి సెమీస్, ఫైనల్ లో ఓడిన ఇండియా గత సారి మాత్రం కేవలం గ్రూప్ స్టేజీలోనే వెనుదిరిగింది. దీంతో ఈసారి ఎలాగైనా కప్ కొట్టాలని భావిస్తోంది. రోహిత్ శర్మకు ఇదే చివరి టీ 20 వరల్డ్ కప్ కావొచ్చు. కాబట్టి కచ్చితంగా టీ20 వరల్డ్ కప్ సాధించాలని ఉబలాటపడుతున్నారు. బౌలింగ్‌లో ఫామ్ ఉన్న బుమ్రా, బ్యాటింగ్‌లో విరాట్ కొహ్లి పైనే అందరూ ఆశలు పెట్టుకున్నారు. అమెరికా, వెస్టిండీస్‌లో మ్యా చులు జరుగుతుండటంతో భారత అభిమానులు కాస్త ఆందోళన చెందుతున్నారు. వెస్టిండీస్‌లో 2007లో జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో లీగ్ స్టేజ్‌లోనే ఓడిపోయి ఇంటి బాట పట్టడంతో రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. కానీ ఆ తర్వాత వెంటనే జరిగిన టీ 20 వరల్డ్ కప్‌లో సీనియర్లు పాల్గొనకున్నా జూనియర్లు కప్ కొట్టి తమ సత్తా ఎంటో చూపించారు. ధోని, యువరాజ్, ఆర్పీ సింగ్, శ్రీశాంత్, రాబిన్ ఉతప్ప, రోహిత్ శర్మ, ఇర్ఫాన్ పఠాన్ ఇలా ఎంతోమంది స్టార్లుగా ఎదిగారు. టీ 20 ప్రపంచ కప్ మళ్లీ 16 సంవత్సరాల తర్వాత సాధించి తమ సత్తా నిరూపించాలని కోరుకుంటున్నారు. యశస్వి జైశ్వాల్, సూర్య కుమార్ యాదవ్, రోహిత్, విరాట్‌లతో బ్యాటింగ్ లైనప్ బలంగా ఉండగా.. బౌలింగ్‌లో బుమ్రాతో పాటు సిరాజ్, కుల్దీప్, చాహల్, అక్షర్ పటేల్, జడేజా రాణిస్తే టీం ఇండియా టైటిట్ సాధించడం పెద్ద కష్టమేం కాదు. మరి 16 ఏండ్ల తర్వాత పొట్టి ప్రపంచకప్‌ను తిరిగి సాధిస్తారా లేదా మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.



# హెచ్‌సీఏ టీ20 విజేత మెదక్

- రన్నరప్‌గా కరీంనగర్
- ఉత్తమ ప్లేయర్ అఫ్రీదికి సొంత నిధులు రూ.50 వేలు అందించిన ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు

**హైదరాబాద్ స్పోర్ట్స్ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహించిన అంతర్ జిల్లాల టీ20 క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని మెదక్ జిల్లా జట్టు కైవసం చేసుకోగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచింది. బుధవారం ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన మెదక్ 20 ఓవర్లలో 168/4 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో కరీంనగర్ 20 ఓవర్లలో 145/6 స్కోరు చేసి ఓటమి పాలైంది. మెదక్ జట్టు 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. మెదక్ బ్యాటర్ మహ్మద్ అఫ్రీది అర్ధ సెంచరీ (40 బంతుల్లో 7 సిక్సులు, 2 ఫోర్ల సహాయంతో 80 పరుగులు) రాణించాడు. అఫ్రీదికి హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్‌రావు రూ.50 వేలు నగదు బహుమతిని అందించారు. ముగింపు వేడుకల్లో జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఈ ఏడాదిలానే ప్రతియేటా రాష్ట్రవ్యాప్తంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించి, ఆ వెంటనే అంతర్ జిల్లాల టీ20 టోర్నీని నిర్వహిస్తామని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి, త్వరలోనే ఈ టోర్నీకి ఒక దిగ్గజ క్రికెటర్ పేరు పెడతామని తెలిపారు. హైదరాబాద్‌లో శాటిలైట్ అకాడామీల ఏర్పాటుతో పాటు జిల్లాల నుంచి వచ్చే క్రికెటర్లకు ఇక్కడ శిక్షణ, వసతి సదుపాయం కల్పించే విషయమై కూడా అపెక్స్‌లో చర్చించి, త్వరలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జిత్ సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, సీఈఓ సునీల్, కరీంనగర్ జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఆగంరావు, మెదక్ జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు.




# కేఎల్ రాహుల్ నంబర్ వన్ క్యాప్ అందుకునేనా?

**లక్నో:** కేఎల్ రాహుల్ లక్నో సూపర్ గెయింట్స్ ఆడే సమయంలో అతడు ధరించే క్యాప్‌పై నంబర్ వన్ అని ఉంటుంది. అయితే ఒక ఈవెంట్‌లో పాల్గొన్న కేఎల్ రాహుల్ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. ఎంఎస్ ధోని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే చెన్నై తరఫున ధోని వికెట్ కీపింగ్ చేసే సమయంలో 1 నంబర్ క్యాప్ ధరిస్తాడు. నెంబర్ 1 క్యాప్ ఎందుకు ధరిస్తాడు అని అడగ్గా.. అది స్పెషల్ అని చెన్నై తరఫున నంబర్ 1 ప్లేయర్ ధోనీ అని రిజిస్టర్ చేసుకున్నారని తెలిసింది. ఆ నంబర్ ఎప్పటికీ ఉండిపోతుంది. ఆ తర్వాత ఎంతమంది ఆటగాళ్లు చెన్నైకి ఆడిన వారికి ఆ తర్వాత నంబర్లే దక్కుతాయని అర్థమైంది. దీంతో చెన్నై ధోనిని గౌరవించిన తీరు నచ్చింది. దీంతో పంజాబ్ నంచి లక్నోకు మారినపుడు కొత్తగా జట్టు ఫ్రాంచైజీలో అడుగుపెట్టింది. ఆ సమయంలో ఫ్రాంచైజీ ఓనర్లను సంప్రదించి లక్నోకు సంబంధించిన నంబర్ 1 క్యాపు నాకు కావాలి. ఈ టీంకు నేనే మొదటి ఆటగాడిగా ఎప్పటికీ ఉండాలని కోరాను. దానికి వారు కూడా ఒప్పుకున్నారు. ప్రస్తుతం నేను కూడా నంబర్ 1 లక్నో క్యాప్ ధరిస్తూ క్రికెట్ ఆడానని తెలిపాడు. నంబర్ 1 అనే పాజిటివ్ సంఖ్య. మనలో శక్తిని ఉత్తేజాన్ని... విజయాన్ని తెస్తుందని చెప్పాడు. అందుకే చెన్నైకి ధోని ఎలాగో.. లక్నోకు కేఎల్ రాహుల్ అలాగా ఉండాలని నిర్ణయించుకున్నా.. దీనిపై ఎవరు ఎమన్నా మనందరం ఎప్పుడూ పోరాడేది ఆ నంబర్ వన్ స్థానం కోసమే కదా.. అలాంటప్పుడు దాన్ని నేనేందుకు వదులుకుంటానని చెప్పాడు. దీంతో అందరూ కేఎల్‌ను అభినందించారు. కేఎల్ రాహుల్ లక్నోకు కెప్టెన్‌గా వ్యహరించగా.. ఈ ఐపీఎల్‌లో గ్రూపు స్టేజ్‌లోనే ఇంటి ముఖం పట్టింది.

# బడోసా, సిట్సిపాస్ ముందంజ

**మూడో రౌండ్‌లో కెనిన్, ఫ్రెంచ్ ఓపెన్**



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తొమ్మిదో సీడ్ స్టెఫనొస్ సిట్సిపాస్ (గ్రీస్), సోఫియా కెనిన్ (అమెరికా), పౌలా బడోసా (స్పెయిన్) తదితరులు మూడో రౌండ్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్ విభాగంలో అన్ సీడెడ్ బడోసా అద్భుత ఆటతో ముందంజ వేసింది. ఆసక్తికరంగా సాగిన రెండో రౌండ్‌లో బడోసా 46, 75, 64 తేడాతో బ్రిటన్‌కు చెందిన 26వ సీడ్ కటి బౌల్టర్‌ను ఓడించింది. ఆరంభం నుంచే పోరులో హోరాహోరీ తప్పలేదు. తొలి సెట్‌లో బౌల్టర్ ఆధిపత్యం చెలాయించింది. అద్భుత షాట్లతో బడోసాని ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇదే క్రమంలో సెట్‌ను కూడా దక్కించుకుంది. కానీ రెండో రెండో సెట్‌లో బడోసా పుంజుకుంది. అయినా బౌల్టర్ గట్టి పోటీ ఇచ్చింది. దీంతో సెట్ టైబ్రేకర్‌కు వెళ్లక తప్పలేదు. అయితే ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకోవడంలో సఫలమైన బడోసా సెట్‌ను దక్కించుకుంది. ఇక ఫలితాన్ని తేల్చే మూడో సెట్‌లో కూడా హోరాహోరీ తప్పలేదు. ఇందులో చివరి వరకు నిలకడైన ఆటను కనబరిచిన బడోసా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ముందంజ వేసింది. మరో పోటీలో కెనిన్ జయకేతనం ఎగురవేసింది. ఫ్రాన్స్‌కు చెందిన 21వ సీడ్ కరొలైన్ గార్సియాతో జరిగిన రెండో రౌండ్‌లో కెనిన్ 63, 63తో జయభేరి మోగించింది. ఆరంభం నుంచే కెనిన్ దూకుడైన ఆటను కనబరిచింది. ఏదశలోనూ గార్సియాకు కోలుకునే అవకాశం ఇవ్వలేదు. అద్భుత షాట్లతో విరుచుకు పడిన వరుసగా రెండు సెట్లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో సిట్సిపాస్ ముందంజ వేశాడు. ఆసక్తికరంగా సాగిన రెండో రౌండ్‌లో సిట్సిపాస్ 63, 62, 67, 64 తేడాతో జర్మనీకి చెందిన డానిల్ అల్ట్‌మేర్‌ను ఓడించాడు. ఆరంభం నుంచే పోరు నువ్వా నేనా అన్నట్టు సాగింది. ఇటు సిట్సిపాస్ అటు డానిల్ ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. అయితే నిలకడైన ఆటను కనబరిచిన సిట్సిపాస్ తొలి రెండు సెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మూడో సెట్‌లో మాత్రం డానిల్ పైచేయి సాధించాడు. కానీ నాలుగో సెట్‌లో సిట్సిపాస్ మళ్లీ పుంజుకున్నాడు. తన మార్క్ ఆటతో అలరించిన సిట్సిపాస్ సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. మరో పోటీలో 19వ సీడ్ అలెగ్జాండర్ బబ్లిక్ విజయం సాధించాడు. ఫ్రాన్‌కు చెందిన గ్రిగొరితో జరిగిన రెండో రౌండ్‌లో బబ్లిక్ 64, 75, 63తో జయకేతనం ఎగుర వేశాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116